కేసీఆర్ బీమాతో అందరికీ ధీమా

బీఆర్ఎస్ మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం లభించింది. సీఎం కేసీఆర్ వృద్ధులు, మహిళలు, రైతులు ఇలా అందరికీ ప్రాధాన్యం ఇచ్చారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యంతోపాటు కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకం చాలా బాగున్నాయి. రూ.400కే వంటగ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం గ్రామీణ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది.

– నల్లాని నవీన్ రావు, సర్పంచ్ మునిగలవీడు

మహిళలకు పెద్దన్న సీఎం కేసీఆర్..

బచ్చన్నపేట : మహిళలకు పెద్దన్న సీఎం కేసీఆర్ సార్. వంట గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీపై రూ.400కు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడడం మహిళలకు సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ తీరుతో రూ.1260 పెట్టి గ్యాస్ కొనుక్కుంటున్నం. సబ్సిడీపై సిలిండర్ ఇస్తే పేదల బాధలు తీరినట్లే. ఇప్పటికే ఎన్నో మంచి పనులు చేస్తున్న సీఎం కేసీఆర్ మహిళల సమస్యలు పరిష్కరించేలా నిర్ణయాలు తీసుకోవడం ఆనందంగా ఉంది.

–పారుపల్లి విజయలక్ష్మి, ఆలింపూర్ గ్రామం, బచ్చన్నపేట మండలం, జనగామ జిల్లా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

WANTED

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం–16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252

WANTED

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/- , Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317971

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సీఎం కేసీఆర్‌ను కలిసిన పొన్నాల

- నేడు జనగామ సభలో బీఆర్ఎస్‌లో చేరిక
- సొంతగడ్డ నుంచే మళ్లీ రాజకీయ పునర్జన్మ
- గులాబీ కండువా కప్పుకోనున్న నలుగురు బీజేపీ, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లు?
- జనగామలో బీఆర్ఎస్‌కు కొత్త ఊపు

ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన టీ–పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆయన కుటుంబ సభ్యులు, చిత్రంలో జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : టీ–పీసీసీ తొలి అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదివారం సాయంత్రం ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. పొన్నాల దంపతులు సహా వారి పెద్ద కుమారుడు రామకృష్ణను సాదరంగా ఆహ్వానించిన సీఎం కేసీఆర్ వారి యోగక్షేమాలు తెలుసుకుని కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ కే కేశవరావు, ఎమ్మెల్సీ, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ దాసోజు శ్రవణ్ ఉన్నారు.

నేడు జనగామ సభలో బీఆర్ఎస్‌లోకి..

హైదరాబాద్ నుంచి కేసీఆర్ వెంట హెలికాప్టర్‌లో రానున్న పొన్నాల జనగామ ప్రజా ఆశీర్వాద సభలో అధినేత సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. అదేవిధంగా పట్టణానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నలుగురు కౌన్సిలర్లు గులాబీ తీర్థం పుచ్చుకోబోతున్నట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్‌లో 45 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉన్న పొన్నాల టీ–పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సహా ఏఐసీసీ పెద్దల తీరుపై అసహనంతో పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో జనగామ నుంచి మొదలైన పొన్నాల ప్రస్థానం తిరిగి అదే గడ్డపై గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో రాజకీయ పునర్జన్మ లభించబోతున్నది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పొన్నాల లక్ష్మయ్య లాంటి సీనియర్ నాయకుడు బీఆర్ఎస్‌లో చేరనుండడంతో జనగామలో ఆ పార్టీకి కొత్త ఊపు, అభ్యర్థికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అదనపు బలం పెరగనున్నది.

రఘునాథపల్లి మండల కేంద్రంలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ మేనిఫెస్టోపై సంబురాలు

రఘునాథపల్లి : సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రమేశ్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్‌కుమార్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, జేరిపోతుల మహేందర్, గైని శ్రీనివాస్, మల్యానాయక్, నామాల బుచ్చయ్య పాల్గొన్నారు.

ఆకాంక్షలకు అద్దం పట్టేలా..

- జడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి

ములుగు, అక్టోబర్15 (నమస్తే తెలంగాణ) : దేశంలో ఎక్కడా లేని పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా ఉందని జడ్పీ చైర్‌పర్సన్, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ సంక్షేమంలో కేసీఆర్ పరిపాలన స్వర్ణయుగమని, ఇలాంటి పథకాలు ఏ రాష్ట్రాల్లో అమలు కావడం లేదని అన్నారు. సబ్బండ వర్గాలకు కొండంత అండ కల్పించేలా సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టో ఉందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పథకాల పరిధిని పెంచి లబ్ధిదారులకు మరింత మేలు జరిగేలా పలు అంశాలను చేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంపదను పెంచుతూ పథకాలను ప్రవేశపెడుతూ పదేళ్లుగా తెలంగాణ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని నేడు వెల్లడించిన మేనిఫెస్టోతో తేలిపోయిందన్నారు. ప్రజలంతా ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు.

బీరిశెట్టిగూడెం వార్డు సభ్యురాలు మృతి

దంతాలపల్లి, అక్టోబర్ 15: మండలంలోని బీరిశెట్టిగూడెంలో వార్డు సభ్యురాలు మృతిచెందిన ఘటన ఆదివారం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలోని 8వ వార్డు సభ్యురాలు గుగులోత్ సీతా అనారోగ్యంతో మృతిచెందింది. కాగా జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారావు వేణు సీతా పార్థివదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. వారి వెంట సర్పంచ్ నెహ్రూ, ఎంపీటీసీ రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

రామప్పలో పర్యాటకుల సందడి

- పూజలు చేసిన జిల్లా జడ్జి దంపతులు
- సందర్శించిన విదేశీయురాలు

వెంకటాపూర్, అక్టోబర్ 15 : మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తుల తో సందడిగా మారింది. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు హరీశ్‌శర్మ, ఉమా శంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటో లు, సెల్ఫీలు దిగారు. అనంతరం సరస్సుకు చేరుకొని బోటింగ్ చేశారు.

పూజలు చేసిన జిల్లా జడ్జి దంపతులు

ఆదివారం రామప్పను జిల్లా జడ్జి లలితా శివజ్యోతి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి శేషవస్త్రాలు బహూకరించారు. అనంతరం వారు రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ఎస్సై చల్లా రాజు, పోలీస్, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

పూజలు చేస్తున్న జడ్జి లలితా శివజ్యోతి దంపతులు

అమేజింగ్ టెంపుల్..

అమెరికా దేశానికి చెందిన స్మోల్క్ టిప్పనీ స్టేట్ టూరిస్ట్ గైడ్ కుమార్‌తో కలిసి రామప్పను సందర్శించారు. ఆలయ విశిష్టతను గైడ్స్ ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ అమేజింగ్ టెంపుల్, వేరీ ఫైన్ కార్వింగ్స్ అంటూ కొనియాడారు. తన కెమెరాతో శిల్పాలను ఫొటోలు తీసుకున్నారు.